నమస్తే తెలంగాణ

# మంథని జేఎన్‌టీయూలో ఆధునిక ఇండోర్ గేమ్స్ సౌకర్యాలు



పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

రామగిరి, సెప్టెంబర్ 18: స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యాజమాన్యం ఆధునిక ఇండోర్ గేమ్స్ సౌకర్యాలు కల్పించింది. కళాశాల ప్రిన్సిపాల్ బీ.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్‌తో కలిసి ఈ ఆధునిక సదుపాయాలతో కూడిన ఇండోర్ క్రీడల కోర్టులను గురువారం ప్రారంభించారు. జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి మంథని కళాశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు ఇండోర్ క్రీడా సౌకర్యాలను ఆధునీకరించాలని కోరారు. స్పందించిన వీసీ వెంటనే నిధులను మంజూరు చేశారు. రూ.3లక్షలతో సింథటిక్ రబ్బర్ మ్యాట్లతో మూడు షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులు, రూ.2లక్షలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రబ్బర్ కబడ్డీ మ్యాట్‌లు, టెన్నిస్‌కు ప్రత్యేక మ్యాట్లు ఏర్పాటు చేశారు. అదనంగా నాలుగు క్యారమ్ బోర్డులు, పది చెస్ బోర్డులు అందుబాటులో ఉంచారు. అన్ని క్రీడలు ఒకే చోట నిర్వహించేలా పెద్ద ఇండోర్ షెడ్ కేటాయించారు. రాత్రి వేళల్లో కూడా గేమ్స్ ఆడుకునేందుకు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సీహెచ్ సుమన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌పాల్, పీడీ కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్, ఏఈఈ ప్రభాకర్ క్రీడాకారులు ఉన్నారు. ఎన్‌వైకే, మై భారత్ ఆధ్వర్యంలో 23, 24 తేదీల్లో బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు, నిర్వాహకులు మహేశ్ తెలిపారు. రెండు రోజుల పాటు బాలురకు వాలీబాల్, కబడ్డీ, 400 మీటర్ల పరుగు, షాట్‌పుట్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్ పోటీలు నిర్వహించనున్నారు. బాలికలకు షటిల్ బ్యాడ్మింటన్, చెస్ పోటీలు ఉంటాయి. రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన 15 నుంచి 29 సం.ల వయస్సు గల యువతీ యువకులు పోటీల్లో పాల్గొనే అర్హత కలిగి ఉంటారు. ఈనెల 22వ తేదీన సాయంత్రం 5 గం.ల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. వివరాలకు 9059818383, 7993604489 నంబర్లలో సంప్రదించాలన్నారు.

సూర్య
www.suryaa.com
19 Sep 2025 - Page 9

# ఇండోర్ క్రీడల కోర్టులను ప్రారంభించిన ప్రిన్సిపాల్

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని క్రీడాకారులకు యాజమాన్యం ఇండోర్ గేమ్స్ ఆధునిక సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది. ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఇండోర్ క్రీడల కోర్టులను గురు వారం ప్రిన్సిపాల్ బలుసు విష్ణువర్దన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారి మంథని కళాశాలను సందర్శించిన సమయంలో కళాశాల విద్యార్థులు ఇండోర్ క్రీడలను ఆధునికరించాలని అభ్యర్థించారు. స్పందించిన విసి తక్షణమే నిధులను మంజూరు చేశారు. మూడు లక్షల రూపాయలతో సింథటిక్ రబ్బర్ మ్యాట్లతో మూడు షటిల్ బాడ్మింటన్ కోర్టులు, రెండు లక్షల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రబ్బర్ కబడ్డీ మ్యాట్లు, అలాగే టేబుల్ టెన్నిస్ కు మ్యాట్లు మంజూరు చేశారు. దీనికి తోడు నాలుగు క్యారమ్ బోర్డులు, పది చెస్ బోర్డులతో అన్ని క్రీడలను ఒకే చోట ఏర్పాటు చేసే విధంగా ప్రిన్సిపాల్ పెద్ద ఇండోర్ షెడ్ ను కేటాయించారు. రాత్రి వేళలోను ఆడుకునేలా చక్కటి ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆధునీకరించిన ఇండోర్ గేమ్స్ ను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సిహెచ్.సుమన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్ పాల్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, జి. సునీల్ కుమార్, ఏఇఇ ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సాక్షి

# ఇండోర్ స్టేడియాన్ని సద్వినియోగం చేసుకోవాలి



క్యారమ్స్ ఆడుతున్న ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ తదితరులు

రామగిరి(మంథని): మంథని జేఎన్టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇండోర్ స్టేడియాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బులుసు విష్ణువర్ధన్ అన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ఇండోర్ స్టేడియాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి మంథని జేఎన్టీయూ కళాశాలను సందర్శించినప్పుడు ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.3 లక్షలతో సింథటిక్ రబ్బర్ మ్యాట్లతో మూడు షటిల్ బాడ్మింటన్ కోర్టులు, రూ.2 లక్షలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రబ్బర్ కబడ్డీ మ్యాట్లు, టేబుల్ టెన్నీస్ మ్యాట్లు మంజూరు చేశారని, అలాగే 4 క్యారమ్ బోర్డులు, పది చెస్ బోర్డులతో కలిసి అన్ని ఒకే దగ్గర ఉండేలా ఇండోర్ స్టేడియం నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, పరిపాలనాధికారి సీహెచ్.సుమన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌పాల్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్‌గౌడ్, ఏఈఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# ఇండోర్ క్రీడా కోర్టులు ప్రారంభం



చెస్ ఆడుతున్న ప్రిన్సిపల్ విష్ణువర్ధన్

కమాన్ పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే: రామగిరి మండలం పన్నూరు లోని మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇండోర్ క్రీడల కోర్టులను గురువారం ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇటీవల జేఎన్టీయూకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాగా విద్యార్థులు ఇండోర్ క్రీడలను ఆధునికీకరించాలని అభ్యర్థించారన్నారు. రూ.3 లక్షలతో సింథటిక్ రబ్బర్ మ్యాట్లతో మూడు షటిల్ బాడ్మింటన్ కోర్టులు, రూ.2 లక్షలతో రబ్బర్ కబడ్డీ మ్యాట్లు, టేబుల్ టెన్నిస్ మ్యాట్లు మంజూరు చేశారన్నారు. పది చెస్ బోర్డులతో అన్ని క్రీడలను ఒకే చోట ఏర్పాటు చేసే విధంగా ఇండోర్ షెడ్‌ను కేటాయించారన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్, పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌పాల్, ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్, ఏఈఈ ప్రభాకర్ పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ

# జెఎన్‌టియులో ఆధునిక ఇండోర్ కోర్టుల ప్రారంభోత్సవం



**మన తెలంగాణ/రామగిరి :** మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలోని క్రీడాకారులకు యాజమాన్యం ఇండోర్ గేమ్స్‌లో ఆధునిక సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది. ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఇండోర్ క్రీడల కోర్టులను గురువారం ప్రిన్స్‌పాల్ బి విష్ణువర్ధన్ వైస్ ప్రిన్స్‌పాల్ ఎం ఉదయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. జెఎన్‌టియు హెచ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదటి సారి మంథని కళాశాలను సందర్శించిన సమయంలో కళాశాల విద్యార్థులు ఇండోర్ క్రీడలను ఆధునికరించాలని అభ్యర్థించారు. స్పందించిన విసి తక్షణమే నిధులను మంజూరు చేశారు. మూడు లక్షల రూపాయలతో సింథటిక్ రబ్బర్ మ్యాట్‌లతో మూడు షటిల్ బాడ్‌మింటన్ కోర్టులు, రెండు లక్షల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రబ్బర్ కబడ్డీ మ్యాట్‌లు, అలాగే టెన్నిస్‌కు మ్యాట్‌లు మంజూరు చేశారు. దీనికి తోడు నాలుగు క్యారమ్ బోర్డులు, పది చెస్ బోర్డులతో అన్ని క్రీడలను ఒకే చోట ఏర్పాటు చేసే విధంగా ప్రిన్స్‌పాల్ పెద్ద ఇండోర్ షెడ్‌ను కేటాయించారు. రాత్రి వేళలోను ఆడుకునేలా చక్కటి ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆధునికరించిన ఇండోర్ గేమ్స్‌ను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్స్‌పాల్ కోరారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సి హెచ్ సుమన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌పాల్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్‌కుమార్, ఏఇఇ ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ాయత్రి
విద్యా
కార్యక్ర
అజయ్

www.manatelangana.news
మన తెలంగాణ

# జెఎన్‌టియులో మైభారత్ బ్లాక్ స్థాయి క్రీడలు

మన తెలంగాణ/రామగిరి : నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23, 24 తేదీల్లో మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో బ్లాక్ స్థాయి రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు చెందిన యువ క్రీడాకారులకు పలు పోటీలు నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకటరాంబాబు, టోర్నీ నిర్వాహకులు మహేష్ ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు బాలురకు వాలీబాల్, కబడ్డీ, 400 మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్, షటిల్ బాడ్మింటన్, చెస్, బాలికలకు షటిల్ బాడ్మింటన్, చెస్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. రెండు మండలాలకు చెందిన 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు. ఈ నెల 22 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకునే క్రీడాకారులు 9059818383, 7993604489 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ

# జెఎన్‌టీయులో ఇండోర్ క్రీడా కోర్టులు ప్రారంభం

నవతెలంగాణ - రామగిరి



మంథని జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలోని క్రీడాకారులకు యాజమాన్యం ఇండోర్ గేమ్స్ ఆధునిక సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది. ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఇండోర్ క్రీడల కోర్టులను గురువారం ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్‌కుమార్ ప్రారంభించారు. మూడు లక్షల రూపాయలతో సింథటిక్ రబ్బర్ మ్యాట్లతో మూడు షటిల్ బాడ్మింటన్ కోర్టులు, రెండులక్షల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రబ్బర్ కబడ్డీ మ్యాట్లు, అలాగే టేబుల్ టెన్నిస్ మ్యాట్లు మంజూరు చేశారు. దీనికి తోడు నాలుగు క్యారమ్ బోర్డులు, పది చెస్ బోర్డులతో అన్ని క్రీడలను ఒకే చోట ఏర్పాటు చేసే విధంగా పెద్ద ఇండోర్ షెడ్‌ను కేటాయించారు. రాత్రి వేళలోను ఆడుకునేలా చక్కటి ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సిహెచ్.సుమన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌పాల్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్‌కుమార్, ఏతుతు ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు

నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో ఈ నెల 23-24న మంథని జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాలలో బ్లాక్ స్థాయి రామగిరి, కమాన్పూర్ మండలాలకు చెందిన యువ క్రీడాకారులకు పలు పోటీలు నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం.వెంకటరాంబాబు, టోర్నీ నిర్వాహకులు మహేష్ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకునే క్రీడాకారులు 9059818383, 799360449 నెంబర్లలో సంప్రదించాలన్నారు.